విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బండే కుటుంబానికి మండలి పరామర్శ

విశాలాంధ్ర-కోడూరు: మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు సోదరుడు, యర్రారెడ్డిపాలెం పాల సేకరణ కేంద్రం మాజీ అధ్యక్షుడు బండే బసవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, వారి కుమారుడు కృష్ణాజిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రావు(రాజా) పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు తోట వెంకట రాంబాబు, కొండవీటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

220 లీటర్లు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వమండలం కూచిపూడి ఆర్టీసీ బస్టాండ్ లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సహకారంతో కొనసాగుతున్న కూలికి మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 33వ రోజైన శుక్రవారం వేము శ్రీరామ్మూర్తి దంపతుల ఆర్థిక సహకారంతోకొన సాగింది. కూచిపూడి అగ్రహారానికి చెందిన కీర్తిశేషులు రాం పున్నయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు మొవ్వ శివారు నరసం పాలెం కు చెందిన వేము శ్రీరామ్మూర్తి దంపతులు సహకరించారు. చల్లటి మంచినీటిని పమిడిముక్కల మండలం సిఆర్పి ఆరేపల్లి శ్రీహరి దంపతులు పంపిణీ చేశారు.

వైసీపీ సొంతడబ్బా... సిగ్గుచేటు

విశాలాంధ్ర-గుడివాడ: టిడ్కో ఇళ్ల పంపిణీలో జగన్ ఎక్కడ మోదీ పేరు ప్రస్తావించలేదని, కనీసం ఫొటోలు కూడా పెట్టకపోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు విమర్శించారు. శుక్రవారం సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు రాజబాబును హౌస్ అరెస్టు చేశారు. ప్రజలను మాయమాటలతో మోసగిస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపుదామని పిలుపునిచ్చారు. రాజబాబు అరెస్టును బిజెపి నాయకులు సూరే లక్ష్మీనారాయణగాంధీ, యర్రపోతు అర్జున్, వలపర్ల వెంకటేశ్వంరావు ఎ సతీష్, శలంకాయల లీలాకుమారి, శీలం శంకర్రావులు ఖండించారు.

ఇద్దరు టీడీపీ మహిళా నేతలు అరెస్టు

విశాలాంధ్ర-గుడివాడ: గుడివాడ పర్యటనలో భాగంగా శుక్రవారం సీఎం జగన్‌కు నిరసన తెలిపేందుకు తెలుగు మహిళ నాయకులు అసిలేటి నిర్మల, సిరిపురపు తులసి రాణి మల్లాయిపాలెం పొలాల్లో సీఎం హెలిపాడ్ దిగుతుండగా గో బ్యాక్ సైకో సీఎం అంటూ నల్ల బెలూన్లు వదిలి నిరసన తెలిపారు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నేతల ఎక్కడికక్కడ అరెస్టులు చేసినప్పటికి తెలుగు మహిళలు పోలీసుల వలయాన్ని ఛేదించుకొని టిడ్కో ప్రాంగణంలోని హెలిపాడ్ వద్ద వచ్చి నిరసన తెలపడం కొసమెరుపు. నిరసన తెలిపిన మహిళా నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు: ఎంఈఓ

విశాలాంధ్ర-పెడన: ప్రైవేట్ స్కూల్స్ అధిక పీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెడన మండల విద్యాశాఖ అధికారి కె ఎస్ వి ప్రసాద్. తెలిపారు. ఈ విద్యా సంవత్సరం అధిక పీజులు వసూలు చేస్తున్నారన్న నేపథ్యంలో ఎంఈఓ పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. సెయింట్ విన్సెంట్ పల్లోటి హై స్కూల్ ను కళాంజలి హై స్కూల్ ను తనిఖీ చేసి ఆ స్కూల్స్ ప్రిన్సిపాల్ ను వివరణ అడుగగా వారు ప్రభుత్వం వారు నిర్ణయించిన ఫీజులని అమలులో ఉన్నాయని అన్నారు. పాఠశాల యొక్క ఫీజు వివరములను డిస్ప్లే బోర్డులో ఉంచమని ఎంఈఓ ఆదేశించారు. పాఠశాలలో ఎటువంటి టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ అమ్మరాదని తెలిపారు. పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం వారు నిర్ణయించిన ధరలకే అమ్మాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన ఫీజుల కన్నా అధికంగా వసూలు చేసినా పాఠ్యపుస్తకాల ధరలను ప్రభుత్వము వారు నిర్ణయించిన రేట్ల కన్నా అధిక ధరలకు అమ్మినా రికగ్నైజేషన్‌ను రద్దు చేస్తామని ఎంఈఓ కెఎస్‌వి ప్రసాద్ తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-పెడన: వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో 12/04/2023న స్థానిక శ్రీ వాసవి క్షేత్రము ముందు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేటితో 65 రోజులు పూర్తి చేసుకుంది ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ఏప్రిల్ 12న ప్రారంభమైన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం రోజుకు ఒక దాత చొప్పున కొంతమంది దాతల సహకారంతో నేటి వరకు విజయవంతంగా కొనసాగుతుందన్నారు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ అందజేస్తున్నామన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యనిర్వాక అధ్యక్షుడు ఆత్మకూరు సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కొల్లిపర పూర్ణ ప్రదీప్ చిలకల శ్రీనివాస్ గుప్తా కార్యదర్శులు కోడూరు రమేష్ జవాజి నాగు ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా కృష్ణా జిల్లా వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్ చిలకల బాలాజీ గుప్తా కార్యవర్గ సభ్యులు జల్లూరి సత్యనారాయణ సభ్యులు ఇమ్మడి మంగమోహన తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి జగనన్న సురక్ష పథకం ప్రారంభం

విశాలాంధ్ర-పెడన: ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ఈనెల 23వ తేదీ నుంచి జగనన్న సురక్ష అనే పథకాన్ని నూతనంగా ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ పర్యవేక్షణలో పెడన మున్సిపల్ పరిధిలో ఈనెల 23 నుంచి జూలై 23వ తేదీ వరకు నెలరోజుల పాటు జగనన్న సురక్షకార్యక్రమంనిర్వహించబడుతుంది. మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, అధికారులు బృందంగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలు తెలుసుకుని అర్జీలను స్వీకరిస్తారు. టెక్నికల్‌గా ప్రతి ఇంటిని టచ్ చేసి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు, ఏమైనా సర్టిఫికెట్స్ రావాల్సి ఉంటే ఆగస్టు ఒకటో తేదీ లోపు అందజేసే విధంగా జగనన్న సురక్ష కార్యాచరణ ప్రారంభించబడింది. తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది కూడా భాగస్వాములు అవుతారని పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్. మతిన్ ఖాన్ తెలిపారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండలం అంబారుపేట జాతీయ రహదారిపై అక్రమ రేషన్ బియ్యం రవాణా అవుతుండగా సమాచారం తెలుసుకున్న గ్రామ వీఆర్వో అప్పారావు బియ్యం రవాణా అవుతున్న బొలేరో వాహనాన్ని పట్టుకున్నారు. 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పౌరసరఫరాల అధికారులకు అప్పగించారు. జయంతి గ్రామానికి ఈ రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించారు.

వచ్చే నెల్లో మరికొంతమందికి ఇళ్లు: కొడాలి

విశాలాంధ్ర-గుడివాడ: స్థానిక మల్లాయిపాలెంలో నిర్మించిన 8912 టిడ్కోగృహాలను మాజీమంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం జగన్ చేతుల మీదుగా అందజేశారు. నాని మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఉచితంగా టిడ్కో ఇళ్లు కట్టిస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఐదు లక్షల 52 వేల ఇళ్లు పూర్తయ్యాయనీ, రాష్ట్రంలో ఇప్పటికే 30 లక్షల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. 178 ఎకరాల్లో మరో 7,728 ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని, ఒక్కో లబ్ధిదారునికి ఇచ్చిన స్థలం విలువ రూ.2 నుంచి రూ.10 లక్షలని తెలిపారు. ఇక నుంచి 16 వేలకు పైగా కుటుంబాలు ఈ టిడ్కో ఇళ్లలోనే ఉండబోతున్నాయన్నారు. జగనన్న అక్కచెల్లెమ్మల చేతిలో రూ. 6 నుంచి 15 లక్షల దాకా ఆస్తి పెట్టాం. 8,859 ఇళ్లకు అదనంగా జులై 7వ తేదీన మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. చంద్రబాబు గుడివాడలో నాకు బంధువులు ఉన్నారు, మా సామాజికవర్గం ఉంది అని సొల్లు కబుర్లు చెబుతున్నారనీ, ఈ గుడివాడలో రెండు రైల్వే గేట్లు ఉన్నాయి, రోజుకు 90 రైళ్ళు వెళుతుంటాయి, చంద్రబాబు 14 ఏళ్ళ సీఎంగా ఉన్న సమయంలో 14 సంవత్సరాలు కేంద్రంలో చక్రాలు, బొంగరాలు తిప్పి గాడిదలు కాశాడా అని ప్రశ్నించారు. గుడివాడకు ఫ్లై ఓవర్లు వేయలేదు, గాలికొదిలేశాడు, జగన్ దగ్గరకు వెళ్ళి ఈ సమస్య గురించి చెప్పగానే గడ్కరీని అడిగి శాంక్షన్ చేయించారు. గుడివాడ నియోజకవర్గానికి వైఎస్ఆర్, జగన్‌లు వందల ఎకరాలు కొని నీటి అవసరాలు తీర్చితే చంద్రబాబు ఒక ఎకరం కొన్నారంటే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా అని చాలెంజ్ చేశారు. చంద్రబాబు నీకు దమ్ముంటే గుడివాడ వచ్చి పోటీ చేయ్, గుడివాడలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ. 1500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, గుడివాడ అభివృద్ధికి ఇంకా కొంత డబ్బు అవసరం, జగనన్న వచ్చే ఐదేళ్ళు కూడా సీఎంగా ఉంటావు. రాష్ట్రానికి పర్మినెంట్ సీఎం మీరు, మిమ్మల్ని ఆ సీట్ నుంచి దించగల మగాడు ఇంకా పుట్టలేదని, గుడివాడ ఎమ్మెల్యేగా నేనే ఉంటా, వచ్చే ఐదేళ్ళలో మిగిలిన సాయం చేస్తే చాలన్నారు. పవన్ కల్యాణ్ చాలెంజ్ చేశారనీ, ఆయన అసెంబ్లీలో అడుగుపెడతాను దమ్ముంటే ఆపు అంటున్నాడనీ, పార్టీ పెట్టింది అసెంబ్లీలో అడుగుపెట్టడానికా? అని ప్రశ్నించారు. ఇద్దరు హీరోయిన్లు ఎంపీలు అయ్యారు, ఈయన మాత్రం శాసనసభలో అడుగుపెట్టడానికి పార్టీ అవసరమా, ఇండిపెండెంట్‌గా కూడా అడుగుపెట్టచ్చు. చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా, ఈయన ఎమ్మెల్యేగా అవుతారేమో కానీ, జగన్‌ని సీఎం సీట్ నుంచి కదిపే శక్తి, సామర్థ్యం దేశంలోనే ఎవరికీ లేదన్నారు. రాష్ట్ర పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ, రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ పి.కోటేశ్వరరావు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్, కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ పి.జాషువా, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, టి.కల్పలత, పోతుల సునీత, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), మచిలీపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్, కైకలూరు నియోజకవర్గ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు వల్లభనేని వంశీమోహన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు ఎమ్మెల్యేకు కనిపించడం లేదా?

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో కృష్ణాపురం నుంచి వెళ్ళే పలు రహదారులు ఆరు నెలలుగా కంకర లేచిపోయి ప్రయాణించాలంటేనే భయపడుతున్న ప్రజల అవస్థలు స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు కనిపించడం లేదా అని, తనకేమీ పట్టనట్టు కారులో ప్రయాణించటం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని పామర్రు టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార రాజా పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణాపురం నుండి వీరంకిలాకు, ఐలూరు, అగినపర్రు, కూచిపూడి రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని, కాంట్రాక్టర్ సగం పనులు చేసి తన సామాన్లు సర్దుకుని వెళ్ళిపోవడానికి కారణం స్థానిక ఎమ్మెల్యేనేనని, ఆయనికి కప్పం కట్టాలని హుకుం జారిచేయటంతో చేసేది లేక పనులన్నీ మధ్యలోనే ఆపేసి వెళ్ళిపోయారని రోడ్ పై ముందు వాహనం వెళ్ళుతుంటే వెనుక వచ్చే వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని కొన్ని సమయాలలో రాళ్ళు లేచి వాహనాలు టైర్లు పంక్చర్లు కావడం, దుమ్ములేచి ఎదురు వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగి హాస్పిటల్ పాలైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రహదారు లకు పనులు 15రోజులలో మొదలుపెట్టక పోతే పోరాటం తీవ్రతరం చేస్తామని వర్ల హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు కార్యదర్శి కె.బాబ్జి సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాస రావు యం.వి.సుబ్బయ్య ఎల్.బాబురావు కుమ్మరి రామారావు ఎ.గోపాలకృష్ణ అబ్బాస్ కె.నాగెశ్వర రావు యం.సరేంద్ర నాదెండ్ల సుబ్రహ్మణ్యం బోలెం లక్ష్మీనారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ కార్యదర్శి వినతుల వెల్లువ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం జరిగిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో సీపీఐ తిరువూరు పట్టణ కమిటీ కార్యదర్శి మాలపాటి ఉదయ్ ఫోన్ చేసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను డీఎం వేణు దృష్టికి తెచ్చారు. ఇందులో ప్రధానమైన సమస్యల్లో ముఖ్యంగా 50వేల జనాభా కలిగిన తిరువూరు టౌన్ నుంచి హైదరాబాద్‌కు ఉదయం సూపర్ లగ్జరీ బస్ సర్వీస్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, తిరువూరు ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఉదయం వేళలో హైదరాబాద్ బస్ సర్వీస్ నడపాలి, గతంలో ఖమ్మం జిల్లా జమలాపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి వయా గంపల గూడెం, గోసవీడు మీదుగా ఉదయం 7:30కి, సాయంత్రం 3 గం.లకు నడిచే బస్ సర్వీస్‌లు రద్దు చేశారని, భక్తుల సౌకర్యార్థం తిరువూరు-జమలాపురం సర్వీస్ పునరుద్ధరించాలని కోరారు. బంధువులకు సెండ్ ఆఫ్ నిమిత్తం బస్ ప్రాంగణంలోకి వచ్చే టూ వీలర్స్, వెహికల్స్ కు డిపో కానిస్టేబుల్స్ అక్రమంగా విధిస్తున్న జరిమానా రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఉదయ్ డీఎంకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి చెప్పిన సమస్యలను సావధానంగా విన్న వేణు సాధ్యాసాధ్యాలను పరిశీలించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అమ్మవారిని సన్నిధిలో సుప్రీం కోర్టు జడ్జి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దుర్గమ్మను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు, ఏపీ రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేష సాయి దంపతులు శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ప్రోటోకాల్ మర్యాదలను కల్పించారు. ప్రత్యేక అర్చనలు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, ఆశీస్సులు అందజేశారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: నగరంలోని బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన కెనాల్స్ స్పెషల్ క్లీనింగ్ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం సర్కిల్-3 ఏరియాలోని 16వ డివిజన్‌లో ప్రూబ్రిడ్జి వద్ద కెనాల్స్, చేపల మార్కెట్ బ్రిడ్జి కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంతర్గత రహదారుల్లో పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కేటాయించిన పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూసీడీ పీవో శకుంతల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ ఆనర్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): ఈ విద్యా సంవత్సర 2023-24 నుంచి ప్రవేశపెడుతున్న డిగ్రీ ఆనర్స్, సింగిల్ మేజర్ సబ్జెక్టు, మైనర్ సబ్జెక్టులపై ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ నెల 19వ తేదీన స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తోన్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మూరు శ్రీధర్ తెలిపారు. పటమటలోని త్రివేణి కళాశాలలో శుక్రవారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటమటలోని త్రివేణి మహిళా కళాశాలలో ఉదయం 10గంటలకు ఈ అవగాహన మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో నూతన విద్యా విధానం ప్రకారం ఏపీలో 2023-24 నుంచి డిగ్రీ ఆనర్స్, సింగిల్ మేజర్, మైనర్ సబ్జెక్టులను ప్రవేశ పెడుతున్నారని, దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగు పర్చాలని ఉన్నత విద్యా మండలి ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీల్లో విద్యా సంస్కరణలు చోటు చేసుకోనున్నాయన్నారు. ఈ విధానాలు విద్యార్థులకు మరింత ప్రయోజనం చేకూరతాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, కళాశాల డైరెక్టర్లు, సీతారామిరెడ్డి, సాంబిరెడ్డి తెలిపారు.

29న ఏపీ కబడ్డీ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ (స్పోర్ట్స్): ఏపీ కబడ్డీ జట్టు ఎంపీకలు జూన్ 29న జరుగుతాయని ఏపీ సెక్రటరీ శ్రీకాంత్ తెలిపారు. యువ కబడ్డీ సిరీస్‌లో పాల్గొనేందుకు ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్‌కు ఈఎల్ఈవీ8 ఇండియా స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆహ్వానం అందిందని తెలిపారు. చెన్నైకి చెందిన స్పోర్ట్స్ సంస్థ యువ కబడ్డీ సిరీస్ (వైకెఎస్)ను రాజస్థాన్‌లోని జైపూర్‌లో జూలై 20 నుంచి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలోని ఓ హోటల్ ఆంధ్రా కబడ్డీ సంఘం (ఏకా) కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జూన్ 29న కాకినాడలో తమ సంఘం యువ కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన యువ కబడ్డీ క్రీడాకారులు భవిష్యత్తులో తమ లక్ష్యాలను చేరుకోవడానికి వైకెఎస్ మంచి అవకాశం అని ఆయన అన్నారు. ప్రతి ఆటగాడికి ఒక్కో మ్యాచ్‌కు రూ.2,000 లభిస్తుందని, కబడ్డీ క్రీడాకారుల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కాగా, యువ కబడ్డీ సిరీస్ విజేతకు రూ.20 లక్షల ప్రైజ్ మనీ లభిస్తుందని తెలిపారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5 లక్షలు, 4, 5, 6వ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.2 లక్షలు, రూ.లక్ష, రూ.50 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వివరించారు.

ప్రతిభావంతులను ప్రోత్సహించడం ముదావహం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యలో ప్రతిభ కనబరిచే వారిని మరింత ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం ముదావహమని ఆంధ్రప్రదేశ్ మండల విద్యాశాఖాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదూరి వెంకటరత్నం అన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమస్థానం పొందిన బెజవాడ శ్రీరామ్ (577), మహ్మద్ సాయి సమీర్ (572) మండలస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు, గన్నవరం నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, తృతీయస్థానాలు సాధించారు. పాఠశాలలో ఫస్ట్, సెకండ్ ర్యాంక్‌లు సాధించిన వారిద్దరికి హైస్కూల్ పూర్వ విద్యార్థిని, అడ్వకేట్ గోవిందు శారత తన తల్లి గోవిందు చిన్నమ్మాయి పేరిట ఏటా ఇచ్చే నగదు పురస్కారం రూ.5 వేలును వెంకటరత్నం పాఠశాల అసెంబ్లీలో శుక్రవారం పంపిణీ చేశారు. ఫిజికల్ డైరెక్టర్ ఎస్ దుర్గా సాగర్, ఎస్ రవి ప్రసాద్, ఉపాధ్యాయులు సరళ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేనిఫెస్టోతోనే రాష్ట్ర భవిత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టీడీపీ పార్టీ విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు ఎమ్ఎస్ బేగ్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. నల్లపాటి రాము మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలపై భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో పలు పథకాల పై మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటన చేయడం చాలా ఆనందగా ఉందన్నారు. మేనిఫెస్టో అన్ని వర్గాలను ఆదుకునే విధంగా ఉందని, అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు రూపాయలు రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు, బిసిలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్ పేదలను సంపన్నులు చేస్తాం-ఆదాయం రెట్టింపు చేస్తాం అని తెలియపరచడాన్ని తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలపై ఎంత అభిమానం ఉందో అని చెప్పడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, తెలుగు దేశం పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో జనభాగీదారీ

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక శాంతి నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జనభాగీదారీ కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ తిరువూరు ప్రాజెక్టు ఇంఛార్జి సీడీపీవో జీ ఝాన్సీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిల్లల ఆట వస్తువులు, పోషకార చార్టులను ప్రదర్శించారు. 0-3 సంవత్సరాల లోపు పిల్లలు, చంటిబిడ్డ తల్లులకు అంగన్వాడీ కేంద్రాల ఆవశ్యకతను కార్యకర్తలు వివరించారు. మూడు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిఒడిలో ఉన్న చిన్నారులు బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తారని, అప్పుడు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే, తల్లిదండ్రులు, సమాజంలోని పరిస్థితులను చిన్నారులు చక్కగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని ఝాన్సీ తెలిపారు. అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

సంస్కరణల ఫలితాలను చేరువ చేయండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలను ప్రతి పేద కుటుంబంలోని చిన్నారులు అందిపుచ్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల, ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న బాలికల జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ప్రతి పేద కుటుంబంలోని విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కలిగిన నాణ్యమైన విద్యను చేరువ చేసే దిశగా ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టిందన్నారు. వీటిని ఆయా వర్గాలు అందిపుచ్చుకునేలా ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రగతి ప్రణాళికపై హెచ్ఎం పజ్జూరి రమేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. మరింత మెరుగైన ఫలితాల దిశగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలపై విచారించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సందేహాలుంటే అనుమతి పత్రాలు చూడొచ్చు

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలోని గురజాడలో గల వీర్రాజు చెరువుకు అన్ని శాఖల నుంచి అనుమతులు ఉన్నాయని ప్రతి పక్షనాయకులు ఎవ్వరికైనా సందేహాలు ఏంటూ అనుమతి పత్రాలు చూపిస్తామని అనవసరంగా ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పై బురద జల్లే మాటలు, రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని గురజాడ సర్పంచ్ జంపాన వీర వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం గురజాడ పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చెరువులో మట్టి తవ్వకానికి అధికారంగా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం ఐదు శాతం స్టాప్ డ్యూటీ కట్టించామని గ్రామంలో ముఖ్యమైన శ్మశానవాటిక, ఎస్.సి.కాలనీ, జగనన్న కాలనీ, మైనారిటీల రోడ్లు మెరక చేసే సమయంలో గిట్టని వారు అనుమతులు లేవంటూ మట్టి తోలే ట్రాక్టర్లను అడ్డుకోవడం టీడీపీ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలనిన్నారు. బీసీ నేత రాజులపాటి రామచంద్రరావు మాట్లాడుతూ మట్టితోలకాలు ఆపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పార్టీ పరంగా ఎమ్మెల్యే కైలే పై అసత్య ప్రచారం చేయవద్దని ఆయన నియోజకవర్గం లో చేసిన మంచి పనులను అందరికి తెలుసునని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ షూకూర్ షాన్ కృష్ణ వేణి రిజ్వాయా బేగం రాజులపాటి గురవయ్య కృష్ణ ప్రసాద్ కాండ్రు దయాకర్ ఇ.నాగరాజు పలువురు వార్డ్ మెంబర్లు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు: మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: నాగాయలంక మండల పరిధిలోని బావుదేవరపల్లిలో జరుగుతున్న అక్రమ త్రవ్వకాలకు సంబంధించి అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బావుదేవరపల్లిలోని డొంకరోడ్డుగా పిలువబడే సర్వే నం 568, 70లలో కొద్ది రోజులుగా జగనన్న లే ఔట్‌ల పేరుతో మట్టి తరలింపును వ్యతిరేకిస్తూ స్థానికులు అడ్డుకోవడంతో అధికార పార్టీ వారికి స్థానికులకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినాయి. ఎట్టకేలకు అధికారులు రంగ ప్రవేశం చేసి మట్టి తరలిస్తున్న టిప్పర్‌లకు, ట్రాక్టర్‌లకు జరిమానాలు విధించారు. అయితే తమ గ్రామ పరిధిలోని డ్రెయినేజీలోని మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తవ్వుకుంటున్నారన్న గ్రామస్తుల ఆందోళనతో బుద్ధ ప్రసాద్ మట్టి తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా అక్రమ త్రవ్వకాలు అధికార దుర్వినియోగం వంటివి జరుగుతున్న వని, పరిపాలనా వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా త్రవ్వకాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అధికారుల తీరును దుయ్యబట్టారు. త్రవ్వకాలకు సంబంధించి ఏ విధమైన అనుమతులు లేనప్పటికీ అడ్డుకున్న రైతుల పై కేసులు పెడతామని బెదిరింపులకు గురి చేయడం అధికారులకు తగదని హితవు పలికారు. ఈ అక్రమ త్రవ్వకాలకు సంబంధించి తహశీల్దారు వివరణ ఇవ్వాల్సి ఉందని శనివారం రైతులతో కలిసి తహశీల్దారు కార్యాలయ ముట్టడి చేపతామన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలే గుణపాఠం చెబుతారు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): అబద్దాల మాంత్రికుడు, మోసపూరిత వ్యక్తి జగన్ అని రానున్న ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బిసీలు 25 సీట్లకు పరిమితం అవుతుందని హైకోర్టు న్యాయవాది, జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం హెూదాలో ఉన్న జగన్ అధికారుల చేత అబద్ధాలు ఆడిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లా గుడివాడ సమీపంలోని మల్లాయపాలెంలో 77 ఎకరాల్లో 8912 టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించినట్లు జగన్ చెప్పారన్నారు. అసలు సీఎం అబద్ధాలు చెబుతున్నారో, నిజాలు చెబుతున్నారో తెలియని పరిస్థితి ఉందని విమర్శించారు. కృష్ణా జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణంపై టిడ్కో అధికారి ఇచ్చిన సమాచారం ప్రకారం కృష్ణా జిల్లాలో మెత్తం 11,520 టిడ్కో ఇళ్లు మంజూరు అయ్యాయని, అందులో బేస్మెట్, దిగువ స్థాయిలో 1680 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. రూఫ్ శ్లాబ్ స్థాయిలో 1584 ఇళ్లు, పాక్షికంగా 6576 టిడ్కో ఇళ్లు నిర్మాణంలో ఉండగా 1680 ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు అధికారులు తెలిపారన్నారు. 1680 ఇళ్లు నిర్మిస్తే 8912 ఇళ్లు నిర్మించినట్లు సీఎం జగన్ ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి టిడ్కో అధికారి ఇచ్చిన సమాచారం తప్పా లేక సీఎం చెప్పింది తప్పా అనే సందేహాన్ని ఆయన వ్యక్తపరిచారు. ఉద్యోగులు వ్యాపార వేత్తల భవిష్యత్తును కూడా నాశనం అయిపోయింది, గ్లోబల్ సమ్మిట్ లో ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన జగన్ కదా దీని పై ఉండవల్లి లాంటి వాళ్ళు ఎందుకు ప్రశ్నించటం లేదన్నారు. ఆంధ్రను చూసి ప్రక్క రాష్ట్రాలైన తెలంగాణ కర్ణాటక తమిళ్ నాడు ప్రజకు నవ్వుతున్నారు. పరసా సురేష్, పల్లెం సురేంద్ర పాల్గొన్నారు.

ఇళ్ళల్లో పని చేసే వారికి సమగ్ర చట్టం తీసుకురావాలి

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): ఇళ్ళల్లో పని చేసే వారికి సమగ్ర చట్టం తీసుకురావాలి అని మాంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ బ్రదర్ వరాగీసే విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న గృహ కార్మికులైన స్త్రీలకు తగిన వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా అనారోగ్య సమస్యలతో జీవిస్తున్నారన్నారు. అటువంటి గృహ కార్మికులను ఐక్యం చేసి వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ మాంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్ అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ ఆర్ హరిత, సిటీ కోఆర్డినేటర్ లోలిత,ఫీల్డ్ కోఆర్డినేటర్ ఎస్తేరు రాణి, ప్రెసిడెంట్ హరిత ,ఎంఎస్ఐ సిబ్బంది లంక దుర్గాదేవి, రమేష్ పాల్గొన్నారు.

ఆర్తులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): ఆర్తులను ఆదుకునేందుకు మహంతి అప్పల నరసయ్య మహాలక్ష్మి ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు ఆర్థికంగా చేయూతగా స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో శుక్రవారం పేద విద్యార్థులకు కలెక్టర్ రూ.60 వేలు ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ మహంతి వాసుదేవరావు, సభ్యులు దూండి రామప్రసాద్, వెంకట గౌతమి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర-తిరువూరు: జగనన్నకు చెబుదాంలో భాగంగా శుక్రవారం గుడివాడ బయల్దేరిన సీపీఐ నాయకులను తిరువూరు పోలీస్‌లు ఎక్కడికక్కడ గృహ నిర్బంధం చేశారు. గుడివాడలో నేడు జరుగుతున్న టిడ్కో గృహ సముదాయాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి తిరువూరులో పంపిణీకి నోచని 1352 మంది టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో సమస్యను వివరించేందుకు సీపీఐ నాయకులు సన్నద్ధం అయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు పెద్దవరం లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరి వెంకటేశ్వర రావులను, తిరువూరులో ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందం రావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ లను ముందస్తుగా గురువారం రాత్రి హౌస్ అరెస్ట్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని, ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచి వేసేందుకు ప్రయత్నిస్తున్న సీ ఎం జగన్మోహన్ రెడ్డి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తూము కృష్ణయ్య హెచ్చరించారు.

ఏసీబీ వలలో వీఆర్వో



విశాలాంధ్ర-వీరులపాడు: పట్టా దారు పాసు పుస్తకం మ్యుటేషన్ కోసం గ్రామ రెవెన్యూ అధికారి రూ.4వేలు ఇవ్వమని రైతును డిమాండ్ చేయడంతో రైతు అవినీతి నిరోధక శాఖను ఆశ్ర యించి వీఆర్వోను రెడ్ హ్యాం డెడ్‌గా పట్టించిన ఘటన శుక్రవారం అల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో చోటు చేసుకుంది. వీరులపాడు మండలం అల్లూరు గ్రామానికి చెందిన రైతు పిల్లి రవికుమార్ తన పూర్వీకుల నుంచి వచ్చిన 50 సెంట్ల వ్యవసాయ భూమి మ్యుటేషన్ కోసం అల్లూరు గ్రామ సచివాలయం-1 గ్రామ రెవెన్యూ అధికారి తేలు శివరామకృష్ణను సంప్రదించగా రూ.4వేలు డిమాండ్ చేశాడు. రవికుమార్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ శాఖ డీఎస్పీ శరత్, శ్రీనివాస్ నేతృత్వంలో శు క్రవారం వలపన్ని వీఆర్వోని పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు సచివాలయం-1లో ఫైల్స్‌ను పరిశీలించారు.

జగనన్న కిట్ల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడరూరల్ : 59వ డివిజన్‌లోని యంకె.బేగ్ హైస్కూల్‌లో శుక్రవారం జగనన్న ఆణిముత్యాలలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానా చేతుల మీదుగా అందజేసారు. అనంతరం షాహినా సుల్తానా జగనన్న కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. యంకె.బేగ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎలిమెంటరి ప్రిన్సిపాల్ ఇమామ్‌బాషా,సానిటరీ ఇన్‌స్పెక్టర్ వందనం, మైనార్టీ నాయకులు హాఫీజుల్ల, డివిజన్ వైసీపీ కో-ఆర్డినేటర్ సందేపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.99లో కేఎఫ్‌సి ఆల్-న్యూ స్నాకర్ శ్రేణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): చికెన్ లాంగర్, వెజ్ లాంగర్, క్లాసిక్ చికెన్ రోల్, రెగ్యులర్ చికెన్ పాప్‌కార్న్ వంటి క్లాసిక్ మేను ఐటెమ్‌ల నుంచే కాదు, అలాగే క్రషర్స్, చాకో లావా, ఫ్రైస్, పెప్సీ వంటి చాలా ఇష్టపడే సైడ్స్‌ను కూడా కేవలం రూ.99లోనే ఎంచుకోండి. కేవలం రూ.99కే లభించే ఈ స్నాకర్స్ డీల్ నిజంగా ఒక విజేత అని చెప్పవచ్చు. కేఎఫ్‌సిలో ఉన్న అన్నిటిలాగే, ఈ స్నాక్స్‌లు కేఎఫ్‌సి ఐదింతల సేఫ్టీ ప్రామిస్ ఆఫ్ శానిటైజేషన్, స్క్రీనింగ్, సోషల్ డిస్టెన్సింగ్, టీకాలు వేయించుకున్న టీమ్‌లతో కాంటాక్ట్‌లెస్ సర్వీస్‌తో లభిస్తాయి. నమ్మశక్యం కాని ధరతో కొత్త కేఎఫ్‌సి స్నాకర్ శ్రేణీతో చిరుతిండి, కూల్‌గా ఉండేందుకు సిద్ధం అవ్వండి. మీరు భోజనం చేసేటప్పుడు లేదా టేక్‌అవే చేస్తున్నప్పుడు రూ.99కి అన్ని కేఎఫ్‌సి రెస్టారెంట్‌లలో మీకు ఇష్టమైన వాటిని ఆర్డర్ చేయండి.

అన్ అకాడమీ నిట్ యూజీ ఘన విజయం..

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షగా పేరుపొందిన నీట్ యూజీ 2023లోనూ సత్తా చాటారు అంకితభావం, కృషి, పట్టుదలతో నీట్ యూజ 2023లో అత్యుత్తమ ర్యాంక్ లను సాధించి, సరికొత్త బెంచ్ మార్క్ ను నెలకొల్పారు విద్యార్థులు దాదాపు 23,000 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు నీట్ యూజీ 2023కి అర్హత సాధించారు.. ఇక ఫలితాలను ఒక్కసారి గమనిస్తే 6 మంది విద్యార్థులు టాప్ 100లో ర్యాంకులు సాధించారు. 54 మంది విద్యార్థులు టాప్ 1000లో ర్యాంకులు సాధించారు. అంతేకాకుండా, 3 మంది విద్యార్థులు రాష్ట్ర టాపర్లుగా 4 మంది విద్యార్థులు కేటగిరీలో టాప్ పొజిషన్లలో నిలిచారు. 21 మంది విద్యార్థులు 700కి పైగా స్కోర్ చేశారు. ఇదంతా నీట్ యూజీలో అన్ అకాడమీ సాధించిన విజయాలు.

పేట సీపీఐ నేతల హౌస్ అరెస్ట్



విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణానికి చెందిన సిపిఐ నేతలను నేటి తెల్లవారు జామున పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పట్టణంలోని 3500 మంది లబ్ధిదా రులకు టిట్కో గృహాలు వెంటనే మంజూరు చేయాలని నేడు సీఎంను కలిసేందుకు చలో గుడివాడ కార్యక్రమాన్ని తలపెట్టగా ముందస్తు హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆంబోజి శివాజీ, ఎ ఐ టి యు సి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు తెలిపారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని వారు అన్నారు.

నేడు తిరుపతమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ దేవస్థానంలో శనివారం హుండీ లెక్కింపు జరుగుతుందని ఈఓ రమేష్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు గమనించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరులో శుక్రవారం సినిమా చూసి తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు తిరువూరు మండలం కాకర్ల వద్ద కారును ఢీకొని మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏ కొండూరు మండలం, ఖమ్మంపాడుకు చెందిన మేడిపల్లి రవీంద్ర (23), జస్వంత్ (22), పవన్ (22) అట్లప్రగడకు చెందిన పల్లెపోగు అశోక్ (24)లు తిరువూరులో సినిమా చూసి ఒకే ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కాకర్ల రామన్నపాలెం మలుపు వద్ద ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో అశోక్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలైన రవీంద్ర తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. జస్వంత్, పవన్ తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. కారు డ్రైవరు పరారయ్యాడు. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తిరువూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మిక్‌లో ముగిసిన అధ్యాపక శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-కంచికచర్ల: మిక్ కాలేజ్ అఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఐసిటి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యాపక శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. సోమవారం ప్రారంభమైన ఈకార్యక్రమంలో ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ ఐసీటీ అకాడమీ కి చెందిన వక్త కుమారగురు అధ్యాపకులకు రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ అసోసియేట్ అను నూతన సాంకేతికత పై అధ్యాప కులకు ఐదు రోజులపాటు శిక్షణ అందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ వలన నియమ ఆధారిత పనులను ఆటోమేట్ చేయటానికి ఎంతగానో తోడ్పడుతుందని కుమారగురు పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి 50 మంది పాల్గొన్నట్లు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డి.ప్రసాద్ తెలిపారు. కళాశాల సిఈఓ డి.పాండురం గారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్,సిఎస్ఇ విభాగాధిపతి డి.ప్రసాద్, పాల్గొన్నారు.

విజయవాడలో ఉద్రిక్తత.... సీపీఐ నేతల అరెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడలో శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన జగనన్నకు చెపుదాం రండి చలో గుడివాడ కార్యక్ర మాన్ని పోలీసులు భగ్నం చేశారు. సీపీఐ కార్యాలయం దాసరి భవన్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ నుంచి రైలులో గుడివాడ చేరుకోవటానికి బయలు దేరిన సీపీఐ నేతలను మార్గ మధ్యలో అడ్డుకుని నిర్బంధగా అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తున్న సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో కూడా టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని కోరుతూ నేరుగా సీఎంను కలిసి విజ్ఞప్తి చేయటానికి టిడ్కో లబ్ధిదారులతో కలిసి సీపీఐ నాయకులు గుడివాడ బయలుదేరారు. ముందుగా లబ్ధిదారులు, సీపీఐ నాయకులు దాసరి భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ మాట్లాడుతూ గుడివాడ ప్రజలు చేసుకున్న పుణ్యం ఏమిటి? విజయవాడ ప్రజలు చేసుకున్న పాపం ఏమిటి? అని ప్రశ్నించారు. విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు నందిగామ ప్రాంతాల్లో వేలాది ఇళ్లు నిర్మించి వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గుడివాడలో సీఎం ఇస్తున్న టిడ్కో ఇళ్లకు ఇంకా రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, వంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదని తెలిపారు. సీఎం ప్రజలను కలవరా? అని ప్రశ్నించారు. సీఎం చేస్తున్న కార్యక్రమాల్లో ఏదో లోపం ఉన్నందునే ప్రజలను కలవలేకపోతున్నారని చెప్పారు.

చలో గుడివాడ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సీపీఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం నిర్మించి టిడ్కో ఇళ్లను ఇప్పటి వరకు ఇవ్వక పోవటం దుర్మార్గం అన్నారు. వైసీపీ వచ్చిన నాలుగేళ్లలో టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సీపీఐ అనేక రూపాల్లో ఆందోళనలు చేసిందన్నారు. 90శాతం పూర్తైన ఇళ్లకు మిగిలిన 10శాతం పూర్తి చేసి ఇవ్వటానికి జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవటం దారుణం అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే చొరవతో అక్కడ ప్రజలకు టిడ్కో ఇళ్లు ఇచ్చారని, ఇప్పుడు గుడివాడ ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఆ నియోజకవర్గ ప్రజలకు ఇళ్లు ఇప్పిస్తున్నారని చెప్పారు. విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్ వైసీపీ ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతు న్నారని చెప్పారు. ఈ వెంటనే వైసీపీ ఎమ్మెల్యేలు చొరవ తీసు కుని టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చేలా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులను గృహనిర్బంధం చేయటాన్ని కోటేశ్వరరావు ఖండిం చారు. అనంతరం ర్యాలీగా బయలు దేరిన నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలించారు.

అరెస్టైన సీపీఐ నాయకులు: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శి వర్గసభ్యులు బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, దుగ్గిరాల సీతారావమ్మ, సీపీఐ నాయ కులు టి.పూర్ణయ్య, కాళ్ళ చిన్నప్ప, దాసిన నారాయణరావు, బోరా రామ కృష్ణ, గూడేల జనార్ధన్, చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, ప్రత్తిపాటి రాజు, డి.పుష్ప, పి.రాణి, నాగరాజు, రాయన గుర్నాధం, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవింద రాజులు, లంకే సాయి ఉన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావును కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా సీపీఐ నాయకులను అరెస్టు చేయ డాన్ని కోటేశ్వరరావు తప్పుబట్టారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించారు.

రామకృష్ణ పరామర్శ: చలో గుడివాడ కార్యక్రమాన్ని అడ్డుకుని అరెస్టు చేసి కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఉంచిన సీపీఐ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శించారు. ప్రభుత్వమే ప్రజా సమస్యలను చెప్పటానికి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. జగనన్నకు చెపుదామని వెళుతుంటే అడ్డుకోవటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును రామకృష్ణ తప్పుబట్టారు.

హరగోపాల్‌పై ఉపా చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రొఫెసర్ హరగోపాల్ సంధ్య, విమలక్క, పద్మజాషా, ఖాసీంతదితరులపై ఉపా చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలని ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి కార్యదర్శి మందగళ్ళ సాయికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక దాసరి భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ నిరంతరం ప్రజా సమస్యలపై మాట్లాడుతూ, ప్రభుత్వానికి సరైన సూచనలు చేస్తూ, అభ్యుదయ భావాలతో రాష్ట్ర, దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో గౌరవం వున్న వ్యక్తికి మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో రాష్ట్ర ప్రభుత్వం దేశద్రోహం కేసును బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఈ కేసును ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు అయ్యప్ప, శివ పాల్గొన్నారు.

To WHOM IT MAY CONCERN

This is for the information of all concerned that ID Card bearing Serial No.769226 have been reported lost/ misplaced/stolen to the company. You are warned against any transactions in cash/Cheque/DD against the above ID CARD.

Any person/entity paying any money against any of the aforesaid id card shall be doing so at his/her/its own risk and peril as the payment so made shall not constitute valid discharge of obligations for payment of any dues of the Company.

All transactions conducted inspite of the notice will be at the sole risk as to consequence of persons involved in such transaction and the company will not be liable in any manner whatsoever.

SBI CARDS & PAYMENT SERVICES PVT LIMITED

Unit Nos. 3C, 3D & 3E, 3rd Floor, Queens Plaza 1-8-382, Queens Plaza, S.P. Road, Secunderabad, TG- 500 003. India

గృహ నిర్మాణాలను త్వరితగతిన చేపటాలి

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతి ప్రాంత లే అవుట్లలో గృహ నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు కాంట్రాక్టర్లను ఆదేశించారు. సీఆర్‌డీఏ పరిధిలోని అమరావతిలో ఆర్ 5 జోన్‌లో పేదలకు కేటా యించిన లే అవుట్లలో గృహ నిర్మాణాలను చేపట్టేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లతో శుక్రవారం స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో కలెక్టర్, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వీఎంసీ అడిషనల్ కమీషనర్ సత్యవతి, కాంట్రాక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సందీప్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు, కమిటీ చైర్మన్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రొటక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (పీసీఆర్), ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ(పీఓఏ)నిఘా, పర్యవేక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో ఎస్సీ, ఎస్టీ బాధితులకు నిర్ణీత సమయంలో పరిహారం అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి 1 నుండి నేటి వరకు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద పోలీస్ శాఖ పరిధిలో అండర్ ఇన్‌వస్టిగేషన్(యుఐ)లో 35, పెండింగ్ ట్రైల్(పిటి)గా 3 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కేసుల విచారణను సత్వరం చేపట్టి పరిష్కరించాలన్నారు. సాక్షులు, సాక్ష్యాధారాల పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, బాధితులకు పూర్తి న్యాయం అందించే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల రక్షణకు రూపొందించిన చట్టాలు, కల్పించిన హక్కులను పరిరక్షించాల్సి ఉందని, జిల్లాలో పెండింగ్‌లోని కేసులపై సమగ్ర విచారణ జరపాలన్నారు. చార్జిషీటు దాఖలులో నిబంధనలు పాటిస్తూ పురోగతి సాధించేందుకు ఆర్‌డీఓలు ప్రతి నెల ప్రత్యేక సమా వేశాలు నిర్వహించాలని, కులధృవీకరణ పత్రాలను రెవెన్యూ శాఖాధికారులు సకాలంలో జారీ చేయాలని ఆదేశించారు. డీఆర్వో కే.మోహన్ కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీసీపీ అజిత, ఆర్‌డీవోలు ఏ.రవీంద్రరావు, వైవీ.ప్రసన్నలక్ష్మి, జిల్లా సాంఘీక సంక్షేమాధికారి బీ.విజయభారతి, గురుకుల విద్యా సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ బీ.సుమిత్రదేవి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాందగయ్య, నంది గామ, సీసీఆర్‌బీ, విజయవాడ్ వెస్ట్, సౌత్, దిశ ఏసీపీలు కే.జనార్ధన్‌రెడ్డి, కే.వెంకటేశ్వరరావు, డాక్టర్ కే.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

IA No: 318/20 OS No:231/17

బిట్వీన్

వేముల వెంకట సుబ్రహ్మణ్యం - వాది

V/S

వేముల సత్యనారాయణ మూర్తి (డైడ్) - ప్రతివాదులు అండ్ అదర్స్

అద్దేపల్లి సీతామహాలక్ష్మి వైఫ్ ఆఫ్ వెంకట గంగాధర రావు R/o కోదూరు(v) కోదూరు(M) కృష్ణాజిల్లా

పై నెంబరు దావాను వాది దాఖలు చేసి ఉన్నాడు దావా పెండింగ్‌లో ఉండగా వాది తండ్రి గారు మరణించినారు. వారికి మీరు వారసులై ఉన్నారు. సదరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచు న్నారు కనుక శ్రీ కోర్టువారు మీకు పబ్లికేషన్ ద్వారా తెలియజేయుమని ఆర్డర్ వేసినారు. సదరు పై నెంబరు దావా **ది 3-7-23** న వాయిదా కలదు ఆ రోజున **ఉదయం 10:30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని తెలుపుకో వలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును. ఇందుమూలంగా శ్రీవారి ఉత్తర్వులతో తెలియజేయడమైనది.

వాయిదా 3-7- 23

సిహెచ్ శ్రీనివాసరావు,

నందిగామ వాది తరపు న్యాయవాది, నందిగామ

17-7-23 సెల్ 9848439434

ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, విజయవాడ అర్బన్ మండలం, పటమట గ్రామ కాపురస్తులు అయిన జల్లా రాధాకృష్ణ గారి కుమారుడు జల్లా దుర్గాప్రసాదు అనే వెంకట దుర్గాప్రసాద్ గారి యొక్క సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, వారి తాలూకా ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థిని నా క్లయింటు మరియూ వారి తండ్రి జల్లా రాధాకృష్ణ మరియూ వారి తమ్ముడు జల్లా లోగి దుర్గారాజు గార్లతో కలిసి విజయవాడ కాపురస్తురాలు బొడ్డు రాఘవయ్య గారి భార్య బొడ్డు పార్వతమ్మ గారి వద్ద కొనుగోలు చేసి ది.29-03-2005న పటమట సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి విక్రయ దస్తావేజు నెం. 1667/2005 ద్వారా కొనుగోలు చేసి అనుభవించుచూ ఉన్నట్టి స్థితిలో నా క్లయింటు తమ్ముడగు జల్లా లోగి దుర్గారాజు ది.07.08.2005 న అవివాహితుడుగా మరణించియున్నారని తెలిపియున్నారు. దరిమిలా దిగువ షెడ్యూలాస్థిలోని హక్కు దారుడైన నా క్లయింటు తండ్రి జల్లా రాధాకృష్ణ గారి హక్కును ది. 21.12.2015వ తేదీన పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడినట్టి హక్కు విడుదల దస్తావేజు నెం.8110/2015రు ద్వారా నా క్లయింటు జల్లా దుర్గాప్రసాదు అనే వెంకట దుర్గాప్రసాద్‌కు బదలాయింపు చేసియున్నారని తెలిపియున్నారు. ఈ దిగువ తెలిపిన షెడ్యూలాస్థిపై నా క్లయింటు జల్లా దుర్గాప్రసాదు అనే వెంకట దుర్గాప్రసాద్ గారు సర్వసంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవిస్తూ ఉన్నారని తెలిపి యున్నారు. మరియూ దిగువ షెడ్యూలాస్థిపై ఋణము పొందగోరు నిమిత్తము నా క్లయింటు బ్యాంకులను సంప్రదించుట జరుగుచున్నది. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనా ఎట్టి క్లెయిములు గాని, అభ్యంతరములు గాని ఉన్న యెడల ఈ దిగువ అడ్రసుకు ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాత పూర్వకంగా తెలియజేయవలెను. దరిమి లా వచ్చు అభ్యంతరములు నా క్లయింటు యొక్క విక్రయ లావాదేవీలను బైండు చేయజాలవనిన్నీ మరియూ ఈ ఆస్థిని నిష్పేచిగా భావింతురని ఇందుమూలముగా తెలియ చేయుటమైనది. షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయ వాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రారు యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లో చేరిన, విజయవాడ టౌన్, పటమట గ్రామం రాలూ కా ఆర్.యస్.నెం.114/1ఎ రు, పాత అసెస్మెంట్ నెం.35254బి, కొత్త అసెస్మెంటు నెం.275993రు, డోరు నెం.58-3-18ఎ/1రు దాఖలా చ.గ. 45.0లు స్థిరాస్థి నివేశన స్థలమునందలి గ్రౌండు, ఫస్టు, ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. దాబా ఇంటికి **హద్దులు: తూర్పు:** బొడ్డు పార్వతమ్మ గారి ఆస్థి, **దక్షిణం:** పరసా రాజబాబు గారి ఆస్థి, **పడమర:** బుడిగి రాఘవరావు గారి ఆస్థి, **ఉత్తరం:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు హద్దు. - యీ హద్దుల మధ్య చ.గ.45.0 లు సదరు స్థలములో గల ఆర్.సి.సి. దాబా అందలి యావత్తు యాప్మెంట్ హక్కులతో సహా ..

సి.యస్.యస్.ఆర్. వేణుగోపాల్, అడ్వకేట్, 2వఫ్లోరు, 26-20-15, స్వామి వీధి, విజయవాడ-3

తేది. 16.06.2023 విజయవాడ ఫోన్: 9848234515

విశాలాంధ్ర

ఎన్‌టీఆర్ జిల్లా

1258 మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతుల నుంచి 1258 మట్టి నమూనాలను సేకరించినట్లు ఏవో పీ పద్మ తెలిపారు. శుక్ర వారం భూసార పరీక్షల నిమిత్తం వీఏఏ లు పాత తిరువూరులోని రైతుల భూముల నుంచి సేకరిస్తున్న మట్టి నమూనాలను ఆమె పర్యవేక్షించారు. సేకరించిన నమూనాలను గొల్ల పూడి భూసార పరీక్షా కేంద్రానికి పంపి ఉచితంగా పరీక్ష చేసి, విశ్లేషణ ఫలితాలు ఇస్తా మన్నారు. రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

ప్రవళిక కుటుంబానికి కృష్ణమాదిగ పరామర్శ

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని పోలం పల్లిలో మే 7న తుంగ ప్రవళిక(15) అనే బాలిక అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండల ప్రజలకు తెలిసిందే. శుక్రవారం మందకృష్ణ మాదిగ పోలంపల్లి గ్రామా నికి వెళ్లి ప్రవళిక కుటుంబ సభ్యులను పరా మర్శించారు. గ్రామస్తులతో కలిసి ప్రవళిక మృతి చెందిన బావిని పరిశీలించి అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. కచ్చితంగా ఇది హత్య అని, ఆ కోణంలో పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. దళిత బిడ్డకు ఇటువంటి స్థితి రావడం బాధాకర విషయమని, కచ్చితంగా ఇది హత్య అని పోలీసులు సమగ్ర స్థాయిలో విచారణ జరిపి బాధితుల కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఉపేక్షించేది లేదన్నారు.

ఐదు కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఓ ప్రైవేట్ స్కూల్ రోడ్డులో గంజాయి కలిగిన ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మైలవరానికి చెందిన ఇద్దరు, వించిపేటకు చెందిన ఇద్దరు, భవానీపురంకు ఒకరిని అదుపలోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 5కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ప్రకటన

మహారాజ శ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో

O.S No.1514/2021

Between:-

Indian Bank
Mogalrajpuram Branch
MG Road, Vijayawada ..... Plaintiff

and

Indian Movie Photography
Rep. by Its Proprietor G. Santhosh Kumar & 2 Others ..... Defendants

To,

1) Indian Movie Photography Rep. by Its Proprietor Gudimella Santhosh Kumar, S/o. Late Chakrapani, Door No.76-8/2-7A, Manava Mandiram Road, Bhavanipuram, Vijayawaa (D_1)
2) Gadamsetty Praveen Kumar, S/o. Suryanarayana, Door No.12-69, Plot No.103, Vasista Enclave, Krishna Nagar Vijayawada (D_3)

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన D_1 & D_3 హాజరు నిమిత్తం పై కోర్టు వారు ది.26-06-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున పై తెలిపిన D_1 & D_3 ప్రతివాదులు పై తెలిపిన కోర్టు వారి ఎదుట ది.26-06-2023, ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీకు పరోక్షములో కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 26-06-2023

A. NANCHARAIAH, B.Com., B.L.
M. GOPINADH, B.A., LLB
ADVOCATES
29-9-3, 1st Floor, Govindarajulanaidu St,
Nakkala Road, Suryaraopet,
VIJAYAWADA-520 002. Cell: 9440518899

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కానాకియ వాల్ స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నెం. 501, 511, 512, అంధేరి-కుర్ల రోడ్డు, చాకల, అంధేరి, ఈస్ట్ ముంబాయి, మహారాష్ట్ర-40093.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టము") & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 ("నిబంధనలు") నిబంధనల ప్రకారము

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (Fedfina) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువసంతకందారుడు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను అమలు చేయడం ద్వారా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు (లు) జారీ చేయడమైనది. సదరు చట్ట ప్రకారం ఈ డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ ఋణగ్రహీత(లు)ని కోరడమైనది. ఋణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల) సేవ నుండి తప్పించుకుంటున్నారని/నివారిస్తున్నారని దిగువ సంతకందారుడు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయటం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సర్వీస్ అమలు చేయబడుతుంది. డిమాండు నోటీసు(ల)లోని విషయాలు ఈ దిగువన పేర్కొనబడినవి:-

వ. నెం.	సందర్భానుసారంగా ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతలు ఆస్తి హక్కుదారుల యొక్క పేర్లు	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ / తనఖా ఆస్తి	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	1) శ్రీమతి తిరుమిల్లి స్వప్న, భర్త: పప్పుల భాగ్యయ్య (ఋణగ్రహీత), డి.నెం. 23-103, శాంతినగర్, చర్చి రోడ్డు ప్రక్కన, కొండపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521228. వ్యాపారం: మెస్సర్స్ లక్ష్మి గణపతి పేపర్ ప్రొడక్ట్స్ తరఫున యజమాని: శ్రీమతి తిరుమిల్లి స్వప్న, ప్లాట్ నెం. A4 IDA, కొండపల్లి గ్రామము, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521228. 2) శ్రీ పప్పుల భాగ్యయ్య, తండ్రి: తిరుపతయ్య (సహఋణగ్రహీత), డి.నెం. 2-100, కొటికలపూడి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521456. 3) శ్రీ తిరుమిల్లి జయరాజు, తండ్రి: సుబ్బారావు, (హామీదారు), డి.నెం. 23-103, శాంతినగర్, చర్చి రోడ్డు ప్రక్కన, కొండపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521228. ఆస్తి కలిగివున్నది: శ్రీమతి తిరుమిల్లి స్వప్న, డి.నెం.3-65, ఆర్.యస్.నెం. 637/1, పైకాల గ్రామము, జి.పి.కంచికచెర్ల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521180.	కృష్ణా జిల్లా, కంచికచర్ల యస్ఆర్‌ఓ, పరిటాల గ్రామము పంచాయతీ ఏరియా, పరిటాల గ్రామము, డి.నెం.3-70, అసెస్‌మెంట్ నెం. 1476, యస్.నెం.637/1 నందు 194 చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: బజారు; దక్షిణం: బజారు; పడమర: నవులూరి నాగేశ్వరరావు యొక్క ఆస్తి; ఉత్తరం: చింతల వెంకటేశ్వరరావు యొక్క ఆస్తి. శ్రీమతి తిరుమిల్లి స్వప్నకు (ఆమె భాగముతో కలుపుకొని) 194 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణము గల ఆస్తి. శ్రీమతి తిరుమిల్లి స్వప్నకి సొంతమైన ఆస్తి.	14-06-2023 ది.09-06-2023 తేదీనాటికి రూ.23,11,832/- (అక్షరాల ఇరవై మూడు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) NPA తేది: 07-05-2023
2	1) మెస్సర్స్ శ్రీ మణికంఠ చికెన్ సెంటర్ (ఋణగ్రహీత) తరఫున యజమాని: శ్రీ బొమ్మి నాగిరెడ్డి, డి.నెం.6-14, బిసి కాలనీ, పెద్దాపురం గ్రామము, వీరులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521181. 2) శ్రీ బొమ్మి నాగిరెడ్డి, తండ్రి: బొమ్మి కృష్ణారెడ్డి (సహ ఋణగ్రహీత) డి.నెం. 6-14, బిసి కాలనీ, పెద్దాపురం గ్రామము, వీరులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521181. 3) శ్రీ బొమ్మి వెంకటరెడ్డి, తండ్రి: బొమ్మి కృష్ణారెడ్డి (సహ ఋణగ్రహీత) డి.నెం. 6-14, బిసి కాలనీ, పెద్దాపురం గ్రామము, వీరులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521181. 4) శ్రీ బొమ్మి కృష్ణారెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి (సహ ఋణగ్రహీత) డి.నెం. 6-14, బిసి కాలనీ, పెద్దాపురం గ్రామము, వీరులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521181. 5) శ్రీమతి బొమ్మి కృష్ణవేణి, భర్త: కృష్ణారెడ్డి, డి.నెం. 6-14, బిసి కాలనీ, పెద్దాపురం గ్రామము, వీరులపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521181.	కృష్ణా జిల్లా, కంచికచర్ల యస్ఆర్‌ఓ, వీరులపాడు మండలం, పెద్దాపురం గ్రామపంచాయతీ ఏరియా, పెద్దాపురం గ్రామము, ఆర్.యస్.నెం. 112-2బి మరియు డి.నెం.6-14, అసెస్‌మెంట్ నెం. 902 నందు 223.33 చ॥గ॥ లేదా 186.7350 చ॥మీ॥ విస్తీర్ణము గల ఆస్తి మరియు అందులో గ్రౌండ్‌ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి దాబా అన్ని అనుషంగిక హక్కులతో సహా యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: నవరం వెంకట రామారావు యొక్క ఆస్తి; దక్షిణం: నల్లబోతుల చిన్ని ఆస్తి; పడమర: పంచాయతీ రోడ్డు; ఉత్తరం: షేక్ మీరా సైదా యొక్క ఆస్తి. శ్రీ బొమ్మి వెంకటరెడ్డికి సొంతమైన ఆస్తి.	14-06-2023 ది.09-06-2023 తేదీనాటికి రూ.27,98,257/- (అక్షరాల ఇరవైఏడు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) NPA తేది: 07-05-2023
3	1) మెస్సర్స్ సాయిబాబా ఫీ స్వీట్స్ అండ్ బేకరీ (ఋణగ్రహీత) తరఫున యజమాని: కె.శ్రీనివాసరావు, డి.నెం. 35-179, వసంతరాయపురం, మెయిన్ రోడ్డు, 3వ లైను, వార్డు నెం.48, శారదా కాలనీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. 2) శ్రీ కునుకు శ్రీనివాసరావు, తండ్రి: లేటు సుబ్బారావు కునుకు (సహ-ఋణగ్రహీత), డి.నెం. 7-6-342/3, వసంతరాయపురం, 2/3వ లైను, వినాయక టెంపుల్ దగ్గర, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. 3) శ్రీ కునుకు శ్రీనివాసరావు, తండ్రి: లేటు సుబ్బారావు కునుకు (సహ-ఋణగ్రహీత), డి.నెం. 7-6-342/3, వసంతరాయపురం, 2/3వ లైను, వినాయక టెంపుల్ దగ్గర, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. ఆస్తి కలిగివున్నది: శ్రీ కునుకు శ్రీనివాసరావు (ఆస్తి), డి.నెం. 5/28-1-15, ఆర్‌యస్ నెం.43/1, వార్డు నెం.5, గుడివాడ గ్రామము, గుడివాడ మునిసిపల్, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.	కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ జిల్లా, గుడివాడ మునిసిపాలిటీ, 5వ వార్డు, గుడివాడ గ్రామము, ఆర్.యస్.నెం.43/1, అసెస్‌మెంట్ నెం. 106800820, డి.నెం.5/28-1-15 నందు 145.2/9 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: నవరం సాంభంగి రంగారావు యొక్క ఆస్తి-100 లింకులు; దక్షిణం: సొంతి శ్రీహరిరావు యొక్క ఆస్తి-30 లింకులు; పడమర: నవరం సాంభంగి రంగారావు-100 లింకులు; ఉత్తరం: సొంతి మధుసూధనరావు చేత వదిలివేయబడిన 9 లింకులు వెడల్పుగల మార్గము-30 లింకులు. ఈ హద్దుల మధ్యలో శ్రీ కునుకు శ్రీనివాసరావుకు సొంతమైన 145.2/9 చ॥గ॥ లేదా 121.40 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి భవనము.	14-06-2023 ది.09-06-2023 తేదీనాటికి రూ.27,37,277/- (అక్షరాల ఇరవైఏడు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) NPA తేది: 07-05-2023

ఋణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు అమలు తేదీ వరకు ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. Fedfina సురక్షిత ఋణదాత అని మరియు ఋణగ్రహీతలు (లు) పొందే ఋణ సదుపాయము అనేది ఋణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన స్థిరాస్తి / ఆస్తులపై సురక్షిత ఋణం అని ఋణగ్రహీత(లు) గమనించవచ్చు. ఋణగ్రహీత(లు) నిర్దీత గడువులోగా తమ బాధ్యతలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, Fedfina చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సురక్షితమైన ఆస్తులను(ల) స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి అర్హత కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. Fedfina అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు / లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సురక్షిత ఆస్తుల(ల) విక్రయం తర్వాత, Fedfinaకి చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా Fedfinaకి ఉంది. ఈ పరిహారం Fedfinaకు ఏ ఇతర చట్టం క్రింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి చట్టంలోని సెక్షన్ 13(8)కి ఋణగ్రహీత(ల) దృష్టిని ఆహ్వానించడంతోపాటు, చట్టంలోని సెక్షన్ 13(13)కి, ఋణగ్రహీత(లు) Fedfina యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, సురక్షితమైన ఆస్తి(లు)ని డిస్పోజింగ్ లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షిత ఆస్తి(ల) ద్వారా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించబడింది మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోతే, సదరు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుని వద్ద అందుబాటులో ఉంది మరియు ఋణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకదారుని నుండి దానిని సేకరించవచ్చు.

ప్రదేశము: విజయవాడ, తేది: 17-06-2023 సం/- అధీకృత అధికారి, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్